నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 29 సెప్టెంబరు 2024
పేజీలు 8

# ఒకటో తేదీ వంద శాతం పెన్షన్లు పంపిణీ జరగాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చేనెల 1వ తేదీన ఉదయం 5 గంటల నుంచే ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీపై శనివారం ప్రకాశం భవనం నుంచి డి.ఎల్.డి.ఓ.లు, అన్ని మండలాల ఎం.పి.డి.ఓ.లు, మండల స్పెషల్ ఆఫీసర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అక్టోబరు 2వ తేదీ మహాత్మా గాంధీజీ జయంతి అయినందున ప్రభుత్వ సెలవు దినము 1వతేదీనే పెన్షన్ల పంపిణీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2,88,144 పెన్షనర్లు ఉన్నందున వీరికోసం రూ.122.64 కోట్లను మిగతా 3లో




### గుండె పరిరక్షణకు పౌష్టికాహారం, వ్యాయామం తప్పనిసరి

### ఒంగోలులో ప్రపంచ హృదయ దినోత్సవ అవగాహన ర్యాలీ

### కిమ్స్ 3కె వాక్, రన్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ దామోదర్

# ఆరోగ్య నియమాలతోనే గుండె పదిలం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుండె పరిరక్షణకు అందరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ, కిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి సాగర్ సెంటర్, కొత్త కూరగాయల మార్కెట్, గాంధీ పార్క్, మంగమూరు జంక్షన్ మీదగా పోలీస్ కళ్యాణ మండపం వరకు నిర్వహించిన 3కె వాక్, రన్ ర్యాలీను ఎస్పీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 'వరల్డ్ హార్ట్ డే' నాడు ఈ కార్యక్రమం ప్రజలకు హృదయ ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు, హృదయ సంబంధిత వ్యాధుల నివారణకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు దోహదపడుతుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది మృతికి దారితీసే ముఖ్యమైన కారణాల్లో హృదయ సంబంధిత వ్యాధులు ఒకటని, ఇటీవల కాలంలో చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి గుండెపోటు రావడం జరుగుతుందన్నారు. గుండె ఆరోగ్యకరమైన స్థితిలో ఉంచడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని, ఆహార పద్ధతులు అవలంభించడం, ప్రతిరోజు తగిన వ్యాయామం చేయడం, సరైన నిద్ర, మిగతా 3లో

# ప్రభుత్వ ఫలాలు అర్హులందరికీ అందించాలి

## కొప్పోలు, చింతల గ్రామాల్లో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు హుస్సేన్ పర్యటన





ఒంగోలు, మేజర్‌న్యూస్ : జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు, చింతల గ్రామాల మధ్య గల నక్కల కాలనీని సందర్శించి నివాసం ఉంటున్న నక్కల వాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాకు 2008లో 55 కుటుంబాలకు పట్టాలు ఇవ్వడం జరిగిందే కానీ మాకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వలేదని, మేము షెడ్లు వేసుకొని జీవనం సాగిస్తుంటే, కొద్ది పాటి వర్షం కురిసినా మా నివాసాలకు 4,5 అడుగుల మేర వర్షం నీరు వచ్చి చేరడంతో మేము ఈ ప్రాంతంలో జీవనం సాగించడం కష్టంగా ఉండి ఒంగోలు నగరంలో వీధుల వెంబడి మా జీవనం సాగిస్తున్నామని, వర్షం నీరు రాకుండా రివిట్మెంట్ కట్టి భూమి లేవలింగ్ చేసి మాకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నక్కల వాసులు కమిషన్ సభ్యులు దృష్టికి తీసుకురావడం రావడం జరిగింది. అలాగే మాకు వితంతు పెన్షన్లు, వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన, ఆదివాసీ బిడ్డలకు న్యాయం చేయాలన్న లక్ష్యంతో మిగతా 3లో



# ఫుడ్ కోర్టు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని పివీఆర్ స్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేయబోతున్న ఫుడ్ కోర్టు పనులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల పరిశీలించారు. కమిషనర్ వెంకటేశ్వరరావును పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. వేగవంతంగ పనులు చేపట్టేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. దామచర్ల వెంట మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ అధికారులు ఉన్నారు.















## ఒకటో తేదీ వంద శాతం పెన్షన్లు పంపిణీ జరగాలి

**మొదటి పేజీ తరువాయి** ఈనెల 30నే బ్యాంకుల నుండి విత్ డ్రా చేసుకోవాలని ఆమె చెప్పారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించడానికి ఎం.పి.డి.ఓ.ల కార్యాలయాలలో కంట్రోల్ రూము ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 2047పై ప్రభుత్వం దృష్టి సారించినందున ఏయే రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలో ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంటున్నందున ఆది, సోమవారాలలో ఈ సర్వే విస్తృత స్థాయిలో చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని ఉద్యోగులందరూ కచ్చితంగా తమ అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా చూడాలన్నారు. అలాగే ప్రతి సచివాలయ ఉద్యోగితో కనీసం 100 మందిని సర్వే చేయించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, జడ్.పి. సి.ఈ.ఓ. బి. చిరంజీవి, ఎల్.డి.ఎం.డి.రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.






## ఆరోగ్య నియమాలతోనే గుండె పదిలం

మానసిక ఆరోగ్యం ఉండేలా చూసుకోవడం, ఒత్తిడికి లోనుకాకుండా చూసుకోవాలన్నారు. హృదయ నాళ సమస్యలు తరిమికొట్టడానికి డాక్టర్ల సలహా మేరకు హృద్రోగ పరీక్షలు చేయించుకుని గుండె ఆరోగ్యంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వాక్, రన్‌లో అడిషనల్ ఎస్పీలు ఎస్.వి.శ్రీధర్‌రావు, కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కిమ్స్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంకిరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ శ్రీహరి రెడ్డి, వైద్యులు హరీష్, లక్ష్మణ్‌రెడ్డి, కపిల్ కార్తికేయరెడ్డి, ఆనంద్ యాదవ్, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆర్ఐలు రమేష్‌కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, పోలీస్ సిబ్బంది, కిమ్స్ నర్సింగ్ కాలేజీ, క్విజ్ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఫలాలు అర్హులందరికీ అందించాలి

**మొదటి పేజీ తరువాయి** జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ పనిచేస్తున్నదని, ఈ నక్కల వాసుల సమస్యలను తెలుసుకోవడం కోసం ఈ రోజు ఇక్కడకు రావడం జరిగిందన్నారు. 55 కుటుంబాలకు పట్టాలు ఇవ్వడం జరిగిందే కానీ, వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వలేదని, అలాగే సుమారు 20 మంది పిల్లలు ఉన్నారని, వీరు బడికి వెళ్ళకుండా వున్నారని, మాకు వితంతు, వృద్ధాప్య పింఛన్లు ఇవ్వలేదని వీరు తెల్పడం జరిగిందని, వీరి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ సుబ్బారెడ్డి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వరరావు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జగన్నాథ రావు, ఒంగోలు, కొత్తపట్నం తహసీల్దార్లు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోదాములను సందర్శించిన కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శనివారం స్థానిక మామిడి పాలెంలోని ఈవిఎం గోదాములను సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా వివిధ రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల షట్టర్లు తెరిచి అందులోని ఈ.వి.ఎం.లను పరిశీలించారు. వాటి స్థితిగతులను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంగణంలో కల్పిస్తున్న భద్రతపై ఆరా తీశారు. సంబంధిత రికార్డులను తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట రాజకీయ పార్టీల ప్రతినిధులు కాలేషా(టి.డి.పి.), జి.సత్యనారాయణ (బిజె.పి.), క్రాంతికుమార్ (వై.సి.పి.), రసూల్ (కాంగ్రెస్), జిల్లా ఎన్నికల



విభాగ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, ఇతర అధికారులు ఉన్నారు.

### త్వరగా ఫ్రీ హోల్డింగ్ వెరిఫికేషన్

భూముల ఫ్రీ హోల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ అంశంపై సి.సి.ఎల్.ఏ జయలక్ష్మి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్రీ హోల్డింగ్‌కు సంబంధించి జిల్లాలోని పరిస్థితిని వివరించారు. పరిశీలన కోసం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఫుడ్ స్ట్రీట్‌ను ప్రారంభించిన మేయర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛతా హి సేవలో భాగంగా 36వ డివిజన్లోని రంగారాయుడు చెరువు దగ్గర నగరపాలకసంస్థ ఏర్పాటు చేసిన ఫుడ్ స్ట్రీట్‌ను మేయర్ గంగాడ సునీత శనివారం ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతినిత్యం రెడీగా ఉండే ఈ ప్రాంతంలో




చిరుతిండి వ్యాపారులు వారి బండ్లపై వ్యాపారాలు చేసుకుంటూ ఉండటం, వీటివల్ల నగర ప్రజలు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందని, దీనిని రోడ్డుకి ఒకవైపున చేస్తూ ఫుడ్ స్ట్రీట్ ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీనివల్ల వచ్చే వ్యర్థాలన్ని ఒకే చోట చేర్చడం ద్వారా పారిశుద్ధ కార్మికులకు పని సులువు అవుతుందని తెలిపారు. ఈరోజు ప్రారంభించిన ఫుడ్స్ స్ట్రీట్లో సుమారు 31 మందికి మార్కింగ్ చేసి వారి వ్యాపారాలు చేసుకొనుటకు స్థలాలను కేటాయించడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో, కార్పొరేటర్లు, 36వ డివిజన్ టిడిపి అధ్యక్షులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లడ్డు వివాదంపై పోలేరమ్మకు మాజీ మంత్రి సురేష్ పూజలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్శి నియోజకవర్గ శాసనసభ్యులుబూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సభ్యులు మాజీ మంత్రి కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ టంగుటూరు గ్రామంలో వేచి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి గుడి వద్దలిప్రత్యేక పూజలు జరిపించారు. తిరుపతి లడ్డూ ప్రసాదం పై జరుగుతున్న నిరాధార ఆరోపణల పై శుద్ధి చేకూరాలని ఆ దేవ దేవుడైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించారు. కాలమే నిజాన్ని నిగ్గు తెలుస్తుందన్నారు.



## ఉల్లేరమ్మ ఆలయంలో వైసీపీ నేతలు పూజలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: భారతదేశంలో మొదటి స్థానంలో ఉన్న తిరుపతి తిరుమల దేవస్థానం, ప్రపంచంలో రెండవ స్థానంలో ఉన్న తిరుపతి తిరుమల దేవస్థానం లడ్డుపై అసత్య ప్రచారం చేసినందుకు శనివారం జరుగుమల్లిలో ఉల్లేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, జరుగుమల్లి ఉప సర్పంచ్ డి.అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.









## నూతన డిపివోగా గొట్టిపాటి వెంకటనాయుడు

### మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నూతన డిపివోగా గొట్టిపాటి వెంకట నాయుడు నియమితులయ్యారు. శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్‌ను వారి నివాస గృహాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం పలు విషయాలపై చర్చించుకున్నారు.

# కామేపల్లి సెక్టార్ పరిధిలో పౌష్టిక ఆహార మహోత్సవం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కామేపల్లి సెక్టార్ పరిధిలో శనివారం కామేపల్లి అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహార మహోత్సవం సెక్టార్ సూపర్వైజర్ ఎల్.విజయ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు మండలంలో అన్ని గ్రామాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో కార్యకర్తలు ఆయాలు కలిసి మెలిసి పౌష్టిక ఆహార మహోత్సవ కార్యక్రమాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుల వివక్ష, సామాజిక అసమానతలపై

# గుర్రం జాషువా అలుపెరగని పోరాటం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : కుల వివక్ష, సామాజిక అసమానతలపై గుర్రం జాషువా చేసిన అలుపెరుగని పోరాటం మనందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. జాషువా 129వ జయంతిని పురస్కరించుకొని గుర్రం జాషువా సాహిత్య, సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ప్రకాశం భవనంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్.పి ఏ.ఆర్. దామోదర్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. జాషువా విగ్రహానికి వారు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంఘ సంస్కరణ కోసం సాహిత్యాన్ని ఆయుధంగా వాడుకొని జాషువా ఎన్నో గొప్ప రచనలు చేశారని కొనియాడారు. కవిగా, స్వాతంత్ర్య పోరాట యోధునిగా, సంఘ సంస్కర్తగా విశేష కృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన జాషువాను స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. ఎస్.పి. మాట్లాడుతూ కవిగా, మానవతావాదిగా సామాజిక అభ్యున్నతికి గుర్రం జాషువా చేసిన కృషి ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. వంటి సివిల్ సర్వీసులకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు కూడా జాషువా రచనలు పాఠ్యాంశాలుగా ఉన్నాయని, సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎస్.పి. కొనియాడారు. అనంతరం జరిగిన సభలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలుగు సాహిత్య రంగంపై గుర్రం జాషువా తనదైన ముద్ర వేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, డి.ఎం. హెచ్.ఓ .సురేష్ కుమార్. గుర్రం జాషువా సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య, కార్యదర్శి ఎం డ్లూరి రవికుమార్, ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర కో-కన్వీనర్ పానుగంటి షాలేము రాజు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి, ఎం.ఎస్.పి.ఎస్. అధ్యక్షులు కొమ్ము సుజన్, కవులు కత్తి కళ్యాణ్, గంగవరపు సునీత, సామాజిక ఉద్యమకారులు సుధాకరబాబు, అంగలకుర్తి ప్రసాద్, శ్రీరామ్ కౌచ్ సాగర్, నేదరపల్లి జయరాజు, రేనమాల మాధవ, శరత్, చంద్రబోసు, గరటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం: గొట్టిపాటి లక్ష్మి



దొనకొండ, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అంగన్వాడీల ద్వారా పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందని పౌష్టికాహారం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన దొనకొండలో శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహర వారోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పిల్లల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ, అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి బిడ్డకు పౌష్టికాహారం అందేలా అందరూ బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం ఏ సంకల్పంతో అయితే భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసం పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేస్తుందో అది సక్రమంగా వారికి అందే విధంగా మనం బాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లలకు ప్రభుత్వం అందజేసే కోడిగుడ్లు, చిక్కిచెక్కలతో పాటు అనేక పౌష్టికాహార వస్తువులను వారికి అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, సిడిపిఓ భారతి, ఐటీసీ అధికారులు ఎంఈఓ సాంబశివరావు, మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, జడ్పిటిసి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు, ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి





## కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: గిరిజనులు, ఆదివాసీల సమస్యలు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా చూసి, వారి సమస్యల పరిష్కారానికి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ కృషి చేస్తున్నట్లు కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం కొత్తపట్నం మండలం, రంగాయపాలెంలోని తుఫాన్ రక్షిత భవనంలో ఆ ప్రాంత యానాదివాసులతో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ సమావేశమై వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆ ప్రాంత యానాది వాసులు మాట్లాడుతూ, బకింగ్ హామ్ కెనాల్‌ను ఆధారంగా చేసుకుని చేపలు పట్టే వారికి లైసెన్సులు మంజూరు చేయాలని కమీషన్ సభ్యులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు హుస్సేన్ స్పందిస్తూ వెంటనే బకింగ్ హామ్ కెనాల్ పరిధిలో చేపలు పట్టే వృత్తిపై ఆధారపడి జీవించే వారికి లైసెన్సులు మంజూరు చేయాలని, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డిని ఆదేశించగా, నెల రోజుల లోపు డోర్ టు డోర్ వెరిఫికేష చేసి అర్హత ఉన్న వారికి లైసెన్సు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మత్స్య శాఖ జేడి, కమీషన్ సభ్యులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు హుస్సేన్ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టిల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుచున్నదని, ఆ సంక్షేమ పథకాలు ఆయా వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకొని జీవన ప్రమాణాలు మెరుగుపర్చుకోవాలని కమీషన్ సభ్యులు, కాలనీ వాసులకు సూచించారు. షెడ్యూల్డ్ తెగల కమీషన్ ఉందన్న విషయాన్ని చాలా షెడ్యూల్డ్ తెగల వారికి తెలియదని, షెడ్యూల్ తెగల ప్రజలకు కమీషన్ గురించి తెలిసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారికి సూచించారు. బకింగ్ హామ్ కెనాల్ పరిధిలో చేపలు పట్టే ఈ కాలనీవాసులు కోరుతున్న విధంగా ఖచ్చితంగా లైసెన్సు మంజూరు చేయాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పట్టిన చేపలను తెచ్చుకునేలా వారికి ఎలక్ట్రికల్ వాహనాలను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ సుబ్బారెడ్డి, మత్స్య శాఖ జేడి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జగన్నాథ రావు, కొత్తపట్నం తహశీల్దార్ మధుసూధన్ రావు, జిల్లా ఎస్ సి, ఎస్టి విజిలెన్స్ సభ్యులు, యానాది కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అన్నీ విధాలుగా సహకారం అందిస్తాం

- లబ్ధిదారులకు మేలు చేకూర్చటమే ఎన్డీయే లక్ష్యం
- ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు గృహనిర్మాణ శాఖ, నగర పంచాయతీ కమిషనర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని రాజానగర్ లో నిర్వహించిన 'మన ఇళ్ళు - మన గౌరవం' కార్యక్రమంలో భాగంగా రాజానగర్‌లో గృహా నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు వైసీపీ పాలనలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు తానే ఇళ్ళు కట్టిస్తానని చెప్పిన మాటను పక్కన పెట్టి కేవలం పేద ప్రజలకు లక్ష ఎనబై వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నరన్నారు. తాను ఏర్పాటు చేసిన కాలనీల్లో కనీసం మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో పేద ప్రజల కోసం నిర్మించిన టిడ్కో గృహాలను జగన్ రెడ్డి పేద ప్రజలపై అక్కసుతో వాటిని లబ్ధిదారులకు అందకుండా నిలిపివేశారన్నారు. కానీ 2024లో అధికారంలోకి వచ్చిన చంద్రన్న కూటమి ప్రభుత్వం లబ్దిదారుల గృహాలపై ఎటువంటి పక్షపాతం లేకుండా, గృహాలు నిర్మించుకున్న కాలనీల్లో మౌలిక వసతులు, త్రాగునీరు, రోడ్డు నిర్మాణాలు, విద్యుత్ దీపాలు వంటి వసతులను కల్పిస్తుందన్నారు. ప్రభుత్వలే అవుట్ లలో లబ్ధిదారులు తమ గృహా నిర్మాణాలను డిసెంబర్ నాటికీ పూర్తి చేసుకోవాలని, పేదలకు ఎన్డీయే ప్రభుత్వం అన్నీ విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, నగర పంచాయతీ కమిషనర్ వెంకటదాసు, హౌసింగ్ ఈఈ శర్మ, డిఈ ఖదీర్ బాషా, ఎమ్మార్వో ఆంజనేయ రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, కౌన్సిలర్లు బిల్లా రమేష్, పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, లోక్కు రమేష్, దేమా శ్రీరాములు, గడ్డం భాస్కర్ రెడ్డి, షేక్షావలి, దుత్తా బాలఈశ్వరయ్య, బొంతా లక్ష్మిదేవి, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, టీడీపీ నాయకులు సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లడ్డు వివాదంపై ప్రత్యేక ప్రార్ధనలు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని దర్గా కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తిరుమల లడ్డు ప్రసాదంపై, తిరుమల పవిత్రతపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ కుందూరు నాగార్జున రెడ్డి పిలుపుతోప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి బివి రాజు, వైస్ ఎంపీపీ ఖాజా మీయా, మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు టీవీఎస్పి శర్మ భాస్కర్ రెడ్డి, చిరంజీవి, సురేష్, పెరుమారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఎర్రమౌలాలి, రామకోటిరెడ్డి, శ్రీహరి, శేఖర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒద్దెపోగు విజయకుమారికి డాక్టరేట్ ప్రదానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ఒద్దెపోగు విజయకుమారికి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి జియాలజీ విభాగం పరిశోధక విద్యార్థి ఒద్దెపోగు విజయ కుమారికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి దామ్లా నాయక్ తెలిపారు. విభాగ ఆచార్యులు టి.మధు మార్గదర్శకత్వంలో ఇంటిగ్రేటెడ్ హైడ్రోజియోలాజికల్ అండ్ జియోఫిజికల్ స్టడీస్ ఆఫ్ పెద్దవంక వాటర్ షెడ్ ఏరియా గద్వాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఇండియా అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు ఒద్దెపోగు విజయ కుమారికి వర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆమె భర్త మందా నరేష్ కుమార్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు అందరూ ఒద్దెపోగు విజయ కుమారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మన ఇల్లు మన గౌరవం అవగాహన సదస్సు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్డీఏ సర్కార్ గత వైకాపా ప్రభుత్వం తప్పులను సరిదిద్ది పేదలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో మన ఇల్లు మన గౌరవం పేరిట సరికొత్త కార్యక్రమం చేపట్టింది. మండలంలోని తర్లుపాడు జగనన్న కాలనీలో గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ అధ్యక్షతన మన ఇల్లు- మన గౌరవం అనే కార్యక్రమంపై లబ్ధిదారులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ పి.పురార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న ఇల్ల నిర్మాణం కోసం మన ఇల్లు-మన గౌరవం పేరిట లబ్ధిదారులకు న్యాయం చెయ్యాలన్నా ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. మండలంలోని పిఎంఏవై పథకం కింద ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు మార్చి 2025 లోగా గృహనిర్మాణాలు పూర్తిచేయాలని, గడువు లోపల నిర్మాణాలు పూర్తి చేసుకొని పక్షంలో బిల్లులు వచ్చే అవకాశం లేదు. ఆన్లైన్లో నమోదు కారణంగా మరో సారి మంజూరయ్యే అవకాశం లేదు అని,కాబట్టి లబ్ధిదారులకు అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పన, సకాలంలో బిల్లులు చెల్లింపు, ఇసుక, సిమెంటు, ఇనుము సరఫరా చేస్తామని, అధికారులందరూ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామని, కాబట్టి లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎస్.నరసింహులు, మండల విద్యుత్ ఏఈ హనుమాన్ నాయక్, ఎంఈఓ డి.సుజాత, హౌసింగ్ ఏఈ నిర్మల్ బాబు, సూపర్డెంట్ బి.చంద్రశేఖర్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌతకట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి ఈర్ల పెద్ద కాశయ్య, మేకల వెంకట్, అంగిరేకుల బాలకోటయ్య, సచివాలయ, గృహ నిర్మాణ, ఉపాధి హామీ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ప్రియ వదన శనివారం సందర్శించారు. ఆసుపత్రి రికార్డుల తోపాటు ప్రత్యేకంగా గర్భవతుల స్కానింగ్ మిషను రికార్డులను పరిశీలించారు. వైద్యాధికారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ జి.హరీష్, వైద్యాధికారిణి డాక్టర్ ఐశ్వర్య వైద్యాధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దోర్నాల గ్రామం ఎస్టీ కాలనీలో సీజనల్ డిసీజెస్ అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, సూపర్వైజర్ ఇశ్రాయేలు మాట్లాడుతూ ఈ సీజన్లో వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున కాచి చల్లార్చి వడపోసిన నీరు తాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కూడా చెప్పారు. ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఆరోగ్య విద్యా గురించి ప్రజలకు చెప్పారు. మలేరియా, డెంగ్యూ రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు, సూపర్వైజర్ ఇశ్రాయేలు, ఆరోగ్య కార్యకర్త వాలీబాయి, ఆశ కార్యకర్త సరోజిని, ప్రజలు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా 129వ జయంతి



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని విజయనగర కాలనీ గ్రామంలో గ్రామ పెద్దలు, ఉద్యోగస్తులు గ్రామస్తుల ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవులలో ప్రముఖ స్థానం పొందిన కవి గుఱ్ఱం జాషువా అని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు దుడ్డు భాస్కరరావు, తేళ్ల సుబ్బారావు, బుడగుంట్ల లక్ష్మీ నరసయ్య, గొర్రెపాటి రవి, దుడ్డు వందనం, తేళ్ల లక్ష్మీప్రసాద్, దుడ్డు ఏసుపాదం, తేళ్ల లక్ష్మయ్య, చుండూరు వీరయ్య, పసుమర్తి ఋషి కుమార్, నూనె అమ్మయ్య, తేళ్ల మార్క్, బిరుదు సురేష్ కుమార్, దుడ్డు కృపారావు, గొర్రెపాటి వందనం, కొమ్మూరి లైమన్, దుడ్డు కృపారావు, తేళ్ల ఇర్మియ, దుడ్డు బాబూరావు, జాంబు, దిలీప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

### ఉలవపాడులో గుర్రం జాషువా జయంతి వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తెలుగు విభాగం ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగు అధ్యాపకులు వై.సుధాకర బాబు మాట్లాడుతూ జాషువా జీవిత విశేషాలను, నాటి సామాజిక వ్యవస్థలో జాషువా ఎదుర్కొన్న వివక్షత గురించి వివరించారు. విద్యార్థులందరూ జాషువా రచనలు చదివి సామాజిక సమానత్వానికి, తెలుగు సాహిత్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాలను బలోపేతం చేయాలి: ఏపీఎం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డ్వాక్రా మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా పొదుపు సంఘాలను బలోపేతం చేయాలని ఎపియం ఎం.లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య,గ్రామైఖ్య సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగినది ఈ సమావేశంలో ఎపియం మాట్లాడుతూ గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు తమ పరిధిలోని పొదుపు సంఘాలు సకాలంలో ఋణాన్ని చెల్లించే విధంగా చూడాలని అదేవిధంగా స్త్రీనిధి, ఇతర పథకాలకు సంబందించి బకాయిలు పెండింగులో లేకుండా బ్యాంకు నందు జమచేసే విధంగా గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు కృషిచేయాలని ప్రభుత్వం వెలుగు సంస్థ ద్వారా అందిస్తున్న పథకాల గురించి పొదుపు మహిళలకు అవగాహన కల్పించి వీలైనంత మంది మహిళలు వ్యాపార రంగంలో రాణించి ఆర్థికాభివృద్ధి చెందాలి. పొదుపు సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. సమావేశంలో ఎపియం లక్ష్మీనారాయణ, వెలుగు సిసిలు నారాయణమ్మ, మస్తాన్ రెడ్డి, కాశయ్య, సిబ్బంది, వివోఏలు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు



చీరాల, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీ వారి లడ్డు ప్రసాదాన్ని సిఎం చంద్రబాబు అపవిత్రం చేసారంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆపార్టీ నేతలు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శనివారం చీరాల 20వ వార్డు నందు లక్ష్మీ థియేటర్ రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని రాజకీయాలకు వాడుకోవడం కరెక్ట్ కాదన్నారు. తిరుమల లడ్డును తయారు చేసిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అబద్ధాలు చెప్పి ప్రచారం చెయ్యటం న్యాయం కాదన్నారు. కల్తీ జరగగా పోయిన జరిగిందని ప్రచారం చేసి చంద్రబాబు శ్రీవారి ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారన్నారు. నిజ నిర్ధారణలు తొందరలోనే బయటికి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు, గవిని శ్రీనివాసరావు, బొద్దు సుబ్బారావు, కౌన్సిలర్లు బత్తుల అనిల్, గోలి జగదీష్, కంపా అరుణ్, మామిడాల సుబ్బారావు, బక్క అద్దంకి రెడ్డి, ముచ్చు దేవేంద్ర, గోలి గిరిధర్, శిక సురేష్, వాసిమల్ల బ్రదర్స్, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్వైకే, దీక్షా యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛత హి సేవా



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నెహ్రూ యువ కేంద్రం, మై భారత్ యూత్ వాలంటీర్ శ్రీధర సాయి సుబ్బారావు పిలుపునిచ్చారు. మార్కాపురం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, దీక్షా యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులతో కలసి ప్లాస్టిక్‌ను ఏరివేశారు. అదేవిధంగా చెత్తను ఏరివేసి పరిశుభ్రంగా చేశారు. అనంతరం ప్లాస్టిక్ మొత్తాన్ని కవర్లలో వేసి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాలుని రమేష్, ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ శ్యాం సుధాకర్, ఎన్‌సీసీ, దీక్షా యువజన సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## పాలకులు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన ప్రజల అభివృద్ధి సంక్షేమం అనే మాటలు తప్ప గ్రామ అభివృద్ధిపై ఏ నాయకుడు అధికారి కూడా గ్రామాల్లో తొంగి చూసిన పాపాన పోలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 60 సంవత్సరాలు పైగా రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అభివృద్ధి అంతంత మాత్రమే ఆ తర్వాత కొత్తగా ఏర్పడిన తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం పనిచేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఆ పార్టీ అధ్యక్షుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మాత్రమే పల్లె సీమలు అంటే దేశానికి పట్టు కొమ్మలని ప్రజలే దేవుళ్ళని వేదికల మీదచెప్పటమే కాదు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే అభివృద్ధి సంక్షేమం అంటే ఏమిటో ప్రజలకు తెలియజేసిన గొప్ప వ్యక్తి నాటి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలించిన ప్రజల ఖాతాలో సంక్షేమం పేరుతో నగదు బదిలీ చేసి రాష్ట్ర అభివృద్ధి మరిచాడని అందుకు ప్రతిఫలంగా రాజకీయ పరిపాలనలో అనుభవం ఉన్న చంద్రబాబు పాలన లో రైతులకు మేలు చేకూరుతుందని ఆశాభావంతో తెలుగుదేశం పార్టీకి ప్రజలు అధికారం కట్టబెట్టారు. ఈ పరిస్థితుల కనుగుణంగా క్షేత్రస్థాయిలో గ్రామాల్లోని సచివాలయాలను మండల స్థాయి నియోజకవర్గ స్థాయి డివిజన్ జిల్లా స్థాయి అధికారులు పాలన తీరుపై ఏనాడైనా తనిఖీలు నిర్వహించలేదని అభివృద్ధికి సంక్షేమానికి మండల ప్రజలు నోచుకోలేకపోతున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వైసీపీ ఇన్చార్జిపై కో ఆప్షన్ సభ్యుడు స్టేషన్లో ఫిర్యాదు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫిరోజ్(సలీం)భట్టిప్రోలు పోలీస్ స్టేషన్లో వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వరికూటి అశోకబాబు పై భట్టిప్రోలు పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం గుంటూరు ఎ.సి. కాలేజీనందు లా కోర్సు అభ్యసించుచున్నానని తెలియజేస్తూ,వేమూరు నియోజకవర్గ వై.సి.పి.ప్రచార కమిటీ కన్వీనర్ గ,భట్టిప్రోలు మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడుగావున్నానని తెలిపారు. ఈ నేపథ్యంలో గత 27 వ తేదీ అర్ధరాత్రి గం 2 లకు సెల్ నెం.2500814999 నుండి తనకు ఫోను వచ్చిందన్నారు. ఫోను లిఫ్ట్ చేసి ఎవరు అని నేను అడుగగా, నేను వరికూటి అశోక బాబు మాట్లాడుతున్నాను అని చెప్పి,ఏమిరా నువ్వు వాట్సప్‌లో పోస్టులు పెట్టేది,నీ సంగతి చూస్తాను. నువ్వు తెలుగుదేశం పార్టీకి గత ఎన్నికల్లో సపోర్టుచేసి,నా కొడకా మళ్ళీ ఇలాంటి పోస్టులు పెడ తావా,నీ అడ్రసు చెప్పరా నాకొడకా నీ సంగతి చూస్తాను అనే దుర్భాషలాడారని తెలిపారు. నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అయినందున ఆయన కు పలుకుబడి, మంది,మార్బలము ఎక్కువగా వున్నందున నామీద కుట్రపూరితముగా చంపాలి అని వారు ఆలోచిస్తున్నట్లు నాకు తెలియ వచ్చిందని సలీం తెలిపారు. వారు నన్ను నా కుటుంబం మీద దాడి చేస్తారని ఇప్పటికే మనుషులను పెట్టి నాకోసం వెతుకుతున్నారని తెలియవచ్చిందని సలీం తెలిపారు. ఇలాంటి బెదిరింపులకు పాల్పడి నన్ను నా కుటుంబాన్ని చంపుతానని నా నెంబర్ కు ఫోన్ చేసి మరీ సంకేతాలు పంపుతున్నారు. నన్ను బెదిరిస్తున్న ఆడియో రికార్డును పెన్ డ్రైవ్ ద్వారా ఎస్ఐ గారికి రిపోర్టుతో సహా ఇవ్వటం జరిగిందని సలీం తెలిపారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు: ఎస్సై



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామ ప్రజలకు పశువుల కాపరులు పశువులను పొలాలకు తోలుకొని పోయేటప్పుడు జాగ్రత్తగా మార్జిన్ దిగి పశువులు తోలుకొని పోవాలని వెలిగండ్ల ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. ఈ పశువులు నడిరోడ్డుపై వెళ్లేటప్పుడు యాక్సిడెంట్లు అవుతాయని కనుక వాటి యజమానులు తమ గేదెలను రోడ్డు మార్జిన్‌లో తోలుకు పోవాలని ఆయన అన్నారు. మండలం లో శాంతిభద్రతలకు ఆటంకం పరిస్తే ఎలాంటి వారిపైన చర్యలు తీసుకో పడు తుందని ఆయన అన్నారు. మండలంలో పేకాట జూదాలు, బెట్టింగులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని మధుసూదన్ తెలిపారు.

## పాదయాత్రకు మద్దతు పలికిన మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: పుంగనూరు నుండి తిరుమలకు పాదయాత్ర చేస్తున్న భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్‌కు మద్దతుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి పార్టీ అభిమానులు పాల్గొన్నారు. లడ్డు తయారీలో కల్తీ జరిగిందని జరుగుతున్న ప్రచారంపై న్యాయ విచారణ జరిపించాలని పాదయాత్ర చేస్తున్న రామచంద్ర యాదవ్‌కు మద్దతుగా అద్దంకి నుండి సామ్రాజ్యం, యర్రగొండ పాలెం నుండి ఆత్మ రావు బత్తుల భూలక్ష్మి, మార్కాపురం నుండి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేకించి 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాసులు మద్దతు ప్రకటించి పాదయాత్రలో పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్ల జీతం పెంపుదలపై హర్షం



కొండెపి, మేజర్‌న్యూస్: గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతీ డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారికి జీతాలు పెంచుతూ ప్రభుత్వం శుభవార్త తెలియ జేసింది. వీరికి గతంలో నెలకు పదిహేను వేల రూపాయలు జీతం ఇస్తూ ఉండగా ప్రస్తుతం వీరికి 3500 జీతం పెంచి 18500 ఇస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో ఈవో, పిఆర్‌డి చేతుల మీదుగా సిబ్బంది కి శనివారం ఆర్డర్ కాపీని అందించడం జరిగింది. ఈ సందర్భంగా కంప్యూటర్ ఆపరేటర్లు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.




## వేములపాడులో 'మన ఇల్లు మన గౌరవం'

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు గ్రామం నందు మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం సర్పంచ్ మల్లెల తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగ సుబ్బారాయుడు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని లక్ష్యంతో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇల్లు అవసరమైన వారిని గుర్తించి లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఈవోఆర్‌డి హౌసింగ్ ఏఈ కొండయ్య, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలు వేగవంతం కావాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రం లో జరుగుతున్న గృహ నిర్మాణాలను మార్చి నెలాఖరు లోపు పూర్తిచేసుకున్న వారికి మాత్రమే మంజూరు అయిన నిధులు వస్తాయని ప్రత్యేకాధికారి/ఆర్ అండ్ బిడీఈ నరసింహారావు అన్నారు. మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం వేలమూరిపాడు సమీప కాలనీ వద్ద లబ్దిదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశానికి గృహనిర్మాణశాఖ ఏఈ కిరణ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో ఇళ్ల నిర్మాణాలను కొనసాగించేలా అనుమతి ఇచ్చారన్నారు. అయితే మార్చి నెలాఖరు లోపు నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి మాత్రమే బిల్లులు చెల్లింపు జరుగుతుందన్నారు. అయినప్పటికీ నిర్లక్ష్యంగా ఉండి నిర్మాణాలు ఆలస్యమైనట్లయితే మార్చి తరువాత బిల్లులు చెల్లించే అవకాశం లేదన్నారు. తహసీల్దార్ జీ శ్రీచరణ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని సూచించారు. పురపాలక కమిషనర్ డీ రవీంద్ర మాట్లాడుతూ ఎన్నికల కోడ్ కారణంగా నిర్మాణాలు ఆలస్యమయ్యాయని, వెంటనే నిర్మాణాలు పూర్తిచేసు కోవాలన్నారు. కార్యక్రమంలోపురపాలక సంఘం చైర్‌పర్సన్ ఎల్. ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేసు పద్మేష్, కౌన్సిలర్లు కొమ్మాలపాటి సుధీర్, జబ్బార్, గుంజి కోటేశ్వరరావు, మేడం రమణ, మాగులూరి గోపాలకృష్ణ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. వేలమూరిపాడు లేఅవుట్లో మొత్తం 649 ఇళ్లు మంజూరు కాగా 236 పూర్తి అయ్యాయని, 413ఇళ్లు వివిధ దశల్లో ఉన్నట్లు ఏఈ వివరించారు.

## గుర్రం జాషువా 129వ జయంతి



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ లో గల ఎంపీపీ ఎస్ స్కూల్ నందు గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు బుద్ధిష్టు రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ తాళ్లూరు బాబురావు సౌజన్యంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి స్కూల్ హెచ్ఎం కోట అంజమ్మ అధ్యక్షత వహించినారు. స్కూల్ నందు బాలబాలికల చేత గుర్రం జాషువా గేయాలు ఆలపించారు స్కిట్స్ బాలబాలకలచేత వేయించారు. వీరికి తాళ్లూరు బాబురావు పెద్ద బాలశిక్ష బుక్స్, పెన్స్ మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీదేవి ,డాక్టర్ యు దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, అద్దంకి పట్టణ అభివృద్ధికమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, రోటరీ సెక్రటరీ చండూరి మురళి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు అద్దంకి పట్టణంలోని పసుమర్తిపాలెంలో గల గుర్రం జాషువా విగ్రహం వద్ద గుర్రం జాషువా సాహిత్య పీఠం తరపున పి సి హెచ్ కోటయ్య వివిధ సంస్థల బాధ్యులు జాషువాకి నివాళులర్పించారు.

# శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో అన్నా రాంబాబు ప్రత్యేకపూజలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: కలియుగం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో అపవిత్రంపై రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారాన్ని, అబద్ధపు మాటలు ప్రక్షాళన చేయాలని కోరుతూ మార్కాపురంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయంలో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త అన్నా రాంబాబు ప్రత్యేక పూజలు పార్టీ శ్రేణులతో కలిపి నిర్వహించారు. పూజల అనంతరం అన్నా రాంబాబు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం, పవిత్రతను కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదవిశిష్టతను, వైభవాన్ని తిరుపతి దేవస్థానం పేరు ప్రఖ్యాతులను, రాజకీయ దుర్బుద్ధితో జంతువుల కొవ్వుతో కల్తీ జరిగింది అని, జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారాన్ని ప్రక్షాళన చేసేందుకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడైన మార్కాపూర్ నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ అన్నా వెంకట రాంబాబు శనివారం రోజు శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదములో ఎటువంటి కల్తీ జరగనప్పటికీ, అందులో కల్తీ జరిగిందని దుష్ప్రచారం చేయడం ఒక దుర్మార్గమైన చర్య అని, ఇందులో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో కానీ, సిబిఐ ఎంక్వయిరీ గాని వేసి, నిజా నిజాలు ప్రజలు ముందు ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నుల పంపిణీ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నల్లగుంట్ల నందు పెరుమాళ్ళ సత్యనారాయణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులందరికీ రాత పుస్తకాలు, పెన్నులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుటకు నిరుపేదలకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరి స్తుందన్నారు. యూనిఫారాలు, బూట్లు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్ర మానికి సహాయం చేసిన దాతలు తరపున ప్రధానోపాధ్యాయులు రెహమాన్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్‌కు టీడీపీ నేతల విరాళం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అన్న కాంటీన్ విరాళం అందజేశారు. బేస్తవారిపేట మండలం, గలిజేరుగుళ్ళ గ్రామ సర్పంచ్ చింతా దేవభూషణం, గురువయ్య, కొండా కాశిరెడ్డిలు రూ.10వేలు అక్షరాల పదివేల రూపాయల నగదును, కంభం పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ టిడిపి సభ్యులు సయ్యద్ రఫీ, దీనావలి, మహబూబ్ బాషా, ఉస్మాన్ భేగ్‌లు రూ. 20వేలు చెక్కు ద్వారా ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ సందర్భంగా వారందరిని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## పోషకాహారం కిశోర బాలికలకు అవసరం : ఎంపీడీవో



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: స్థానిక మండలంలోని కేజీబీవీ పాఠశాలలో పౌష్టికాహార వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ కమల కుమారి కృపవరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు పాల్గొని కిశోర బాలికలకు పోస్తకాహారం మంచి గుడ్డు, పాలు తిని ఆరోగ్యంగా ఉండాలని బాల్యవివాహాలు జరగకుండా వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వము అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు, ఎంఈఓ-2 రమణయ్య, కేజీబీ ఎస్ఓ అంగన్వాడీ టీచర్స్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## స్టేట్‌మీట్‌కు ఎంపికైన దేవరపాలెం విద్యార్థులు



చీమకుర్తి, మేజరన్యూస్: ప్రకాశం జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ విభాగంలో స్టేట్ మీట్‌కు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల దేవరపాలెం విద్యార్థులు డి.వెంకటలక్ష్మి, సిహెచ్ సృజన, డి.కిషోర్ 8వ తరగతి విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2049 చీమకుర్తి మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో 9వతరగతి విద్యార్థులు చరిత మరియు నీలిమలు మండల స్థాయి ప్రథమ తృతీయ స్థానాలలో ఎంపికైనారు వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులందరూ అభినందనలు తెలిపారు.

## ఊరచెరువు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: సిపిఎం బండ్లమిట్ట శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరావుని కలిసి ఊరచెరువు అభివృద్ధి పైన చర్యలు చేపట్టామని అర్జీ ఇచ్చారు. స్థానికకార్పొరేటర్ శైలజ, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, బేతంశెట్టి హరిబాబు కూడా స్పందించి ఊరచెరువు అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. ఊరచెరువులో కొంతభాగం మంచినీటి చెరువుగా, కొంతభాగం పిల్లల పార్కుగా, చుట్టూ వాకింగ్ ట్రాక్‌గా ఏర్పాటు చెయ్యాలని అర్జిలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, శాఖ కార్యదర్శి పి.నరసింహారావు, మాజీకౌన్సిలర్ కే.విశ్వసేన్, సిపిఎం నాయకులు టీ.భక్తసింగ్‌రాజు పాల్గొన్నారు.

## రాతి ముఖ మండపానికి 3.33 లక్షల విరాళం

అద్దంకి మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖ మండపం నిర్మాణమునకు హైదరాబాద్ వాస్తవ్యులు జమ్మలమడక వెంకట శ్రీనివాసజితేంద్ర ధర్మపత్ని మాధురిలు విరాళముగా రూ,3,33, 333 చెక్కుని ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడికి శనివారం అందజేశారు.అదేవిధంగా దర్శి మండలం పాపిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన వర్రా, రమణారెడ్డి అనూషలు 1,01500విరాళాన్ని అందించారు.



## భగత్‌సింగ్ చరిత్ర నేటి యువతకు స్ఫూర్తిదాయకం



చీమకుర్తి,మేజర్‌న్యూస్: భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ చీమకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘననివాళిలు. స్థానిక పంగురూరి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి. దేవరాజు మాట్లాడుతూ నేటి యువత రీల్ హీరోలను ఫాలో అవ్వడంలో పడి రియల్‌హీరోల చరిత్ర, వారి త్యాగాలు మర్చిపోతున్నారు అన్నారు. నేటి యువత దేశం కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ చరిత్రను గుర్తుపెట్టుకోవాలి అన్నారు. అంతేకాకుండా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్‌వై ద్వారా ఏర్పాటు చేసిన భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా ఏర్పాటు చేసిన ఒకటున్నర సంవత్సరం కాలంలో 400 కు పైగా రక్త దానాలు చేశారు. దేవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు వాసుబాబు, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రవీణ్, పుష్పరాజ్, తేజ, అభిరామ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దామచర్లను కలిసిన జెడ్పీ సిఈవో చిరంజీవి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా జడ్పీ సీఈఓగా నూతనంగా నియమితులైన చిరంజీవి శనివారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలి శారు. ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా ఇరువురు పలు విషయాలు మాట్లాడుకున్నారు.

## నూకసానిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీని శనివారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు నూకసాని బాలాజీకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూకసాని బాలాజీని మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ మాజీ అధ్యక్షుడు మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు తానికొండ వెంకటరావు, తలమల్ల వెంకట్రావు, ముని శ్రీను తదితరులు ఉన్నారు.

## నూకసానికి అభినందనలు వెల్లువ





ఒంగోలు, మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ నూకసాని బాలాజీకు అభినంద నలు వెలువెత్తుతున్నాయి. స్థానిక భాగ్యనగర్‌లోని ప్రకాశం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నూకసానిని పార్టీ నాయకులు, అభిమానులు కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి

- ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందేలా చూడాలి
- జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: గిరిజనుల జీవన ప్రమాణాలు మెరువుపడేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్, అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు జాటోత్‌హుస్సేన్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారి యాతో కలసి, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై గిరిజనుల అభివృద్ధి కోసం వివిధ శాఖల ద్వారా అమలు జరుగుచున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించి, పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ గిరిజనుల జీవన ప్రమాణాలు మెరువుపడేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమానికి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో గిరిజన కుటుంబాలకు అందేలా పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలోని చెంచు గూడెంలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో జన్‌మన్ కార్యక్రమం కింద చెంచుల జీవనప్రమాణాలు మెరుగుపడేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు జిల్లా ఎస్‌సి, ఎస్టి విజిలెన్స్ కమిటీ సభ్యులు, పలువురు గిరిజన ప్రజలు వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ, ఎస్‌సి, ఎస్టి అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధిత కుటుంబాలకు పరిహారం రావల్సి ఉందని, అలాగే ఎస్.సి., ఎస్.టి బోగస్ కుల ధృవీకరణ సర్టిఫికేట్లతో ప్రభుత్వ ఉద్యోగాలు పొంది వున్నారని, వారిపై చర్యలుతీసుకోవాలని, అలాగే పలువురు భూ సమస్యలను జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు దృష్టికి తీసుకువచ్చారు. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ స్పందిస్తూ, ఈ సమావేశంలో ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ఆసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులను ఆదేశం చారు. ఈసమావేశంలో జాయింట్‌కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జాతీయషెడ్యూల్డ్ తెగల కమీ షన్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ నాగేశ్వ రరావు, ఒంగోలు ఆర్డిఓ సుబ్బా రెడ్డి, ఐటిడిఏ పిఓ సురేష్ కుమార్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జగన్నాథ రావు, సాంఘీక సంక్షేమశాఖ డిడి లాక్మా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.















# మన ఇల్లు .. మన గౌరవం లబ్ధిదారులకు అవగాహన సదస్సు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక హౌసింగ్ కార్యాలయంలో శనివారం మన ఇల్లు.. మన గౌరవం లబ్దిదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ జి వెంకటరెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ పూసల శ్రీనివాసులు, టిడిపి పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరైన పక్కా ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. పొదిలి లేఔట్ లో మొత్తం 1494 ఇల్లు మంజూరయ్యాయని, వాటిలో నూట అరవై నాలుగు ఇల్లు ఇప్పటికీ పూర్తయ్యా అన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇండ్లలో 247 ఇల్లు వివిధ స్టేజీల్లో ఆగిపోయినాయని, బేస్ మెంట్ లెవెల్ లో ఆగిన ఇల్ల లబ్ధిదారులు 2025 మార్చి లోపు పూర్తి చేసుకొని బిల్లులు పొందాలని కోరారు. అలాగే స్లాబ్ లెవల్ లో ఉన్న ఇళ్ల లబ్ధిదారులు అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేసుకుని బిల్లులు పొందవచ్చని తెలిపారు. గత ప్రభుత్వంలో చేయని పనులు ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వంలో చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మైనార్టీ నాయకులు ముల్లా బుచ్చిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల తనిఖీ



అద్దంకి మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రభుత్వ వసతి గృహాల తనిఖీలో భాగంగా అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డి.నాగ వెంకటలక్ష్మి అద్దంకిలోని శ్రీ చైతన్య బదిరుల పాఠశాల, ఎస్సీ బాలుర వసతిగృహం పరిశీలించారు.విద్యార్థులకు నీటి సౌకర్యం గదుల్లో ఫ్యాన్లు తనిఖీ చేయడం జరిగింది.హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్స్ పరిశీలించారు. హాస్టల్లో అందజేయబడుతున్న ఆహారం మరియు ఇతర సౌకర్యాల గురించి విచారించి తగు సూచనలు చేశారు.ప్రభుత్వం వారు విద్యార్థులకు అందజేయచున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఎదగాలన్నారు.

## సురేష్‌బాబుకు డాక్టరేట్ ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సామాజిక సేవా రంగం లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపుని తెచ్చుకుని రాష్ట్రంలో వివిధ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న జివిఎస్ఆర్ చారిటబుల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జడ సురేష్ బాబు డాక్టరేట్ అందుకున్నారు. రికార్డ్ డాక్టరేట్‌ను ఆయన ఒంగోలులో అందుకోవటం జరిగింది. సామాజిక సేవ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకోవటమే కాకుండా మానవ హక్కులకు ప్రతిబంధం ఏర్పడినప్పుడు వారికి సత్వరన్యాయం కోసం పోరాడే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. హెూప్ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్ వారు జడ సురేష్ బాబుకు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సామాజిక వేత్త మారెళ్ళ సుబ్బారావు, న్యాయవాది శ్రీనివాస ప్రసాద్, అలాగే బంగారు మెడల్ అవార్డు గ్రహీత చంద్ర, అలాగే జుటూరి కృష్ణమూర్తి. గ్రేస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సాలెం రాజు. తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జడ సురేష్ బాబు సేవలను కొనియాడారు. ఈ గౌరవ డాక్టరేట్ రావడంలో నాకు సహకరించిన నా ఆత్మీయులు అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. మంచి మనసు కలిగిన వ్యక్తులందరూ ఈ వేదిక మీద ఉండటం చాలా గొప్ప విషయమని అన్నారు.

## శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం

### మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

పొదిలి, మేజర్‌న్యూస్: శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందంటూ కూటమి నాయకులు చేస్తున్న దుష్ప్రచారం పూర్తిగా అవాస్తవమని మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. భక్తుల్లో ఆందోళన నెలకొనేలా దుష్ప్రచారం చేసి పాపానికి వడికట్టిన చంద్రబాబు నాయుడు పాపం ప్రక్షాళన కావాలని కోరుతూ శనివారం స్థానిక శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తిరుమల పై పాలకులు, కూటమి నాయకులు చేస్తున్న ప్రచారం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. సిట్ తో కాకుండా సిబిఐ, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను శిక్షించాలన్నారు. కార్యక్రమంలో శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సాయిరాజేశ్వరరావు, కొనకనమిట్ల జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, పేరం సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పేదల భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### – ఎస్టీ కమిషన్‌కు బిల్లా చెన్నయ్య వినతి –



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పర్యటకు విచ్చేసిన సెంట్రల్ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కొత్తపట్నం మండలం లోని ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలు, జిల్లాలోని ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో సర్వేచేయించి వాటిని కడు పేదరికంలో ఉన్న ఎస్సీ ఎస్టీలకు పంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పేదల భూములను ఆక్రమించుకున్న వారు ఎంతటి వారైనా సరే శిక్ష పడేవిధంగా చూడాలన్నారు. ఆయనన్ను కలిసిన వారిలో బిల్లా చెన్నయ్యతో పాటు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకట్రావు, జిల్లా కార్యదర్శి బడుగు శశికుమార్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలనకు క్షేత్రస్థాయిలో ఇబ్బంది కృషి చేయాలి

### – ప్రోగ్రాం మేనేజర్ సయ్యద్ జానీ బాషా –



కొరిశపాడు, మేజర్‌న్యూస్ : హెల్ప్‌టిఐ ప్రాజెక్టులో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని మీకు తెలుసా ఐఇసి అవగాహన కార్యక్రమాలను హెల్ప్‌టిఐ అద్దంకి, మార్టూరు, కొరిసపాడు మండలంలో చాలా చక్కగా అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేస్తున్నారని బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ సయ్యద్ జానీ బాషా పేర్కొన్నారు. శనివారం మేదరమెట్ల, హెల్ప్‌టిఐ కార్యాలన్నీ సందర్శించి హెల్ప్‌టిఐ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కొరకు, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల సేవలు కొరకు క్షేత్రస్థాయిలో సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్ ఎన్వీఎస్ రామ్మోహన్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు, సెక్స్ వర్కర్స్‌కు ప్రభుత్వ పథకాలు చేరువయ్యే విధంగా మీరు పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టీఐ ప్రాజెక్టు డైరెక్టర్ బి.వి. సాగర్, ఓ.ఆర్.డబ్ల్యు. కరుణా, శ్రావణి, మల్లేశ్వరి, కృష్ణవేణి, దుర్గ, ఏఎన్ఎం రాదా, ఎం.ఈ.ఏ. భార్గవ్ పి.ఈ.లు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా, భగత్‌సింగ్‌లకు నివాళులర్పించిన ఐక్యవేదిక



అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకిలోని అంబేద్కర్ భవన్‌లో ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గుర్రం జాషువా 129 వ జయంతి, భగత్‌సింగ్ 117వ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి బి ఎస్ పి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ మందా జోసెఫ్ అధ్యక్షత వహించగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ గుర్రం జాషువా తన కవితల ద్వారా సాహిత్యం ద్వారా సమాజంలోని ఎన్నో రుగ్మతలను పారద్రోలి సమ సమాజ స్థాపనకు పాటుపడ్డాడని, అలాగే భగత్ సింగ్ మంచి దేశభక్తుడని భారతదేశ స్వతంత్ర పోరాటంలో 24 సంవత్సరాలకే ప్రాణాలర్పించిన మహా త్యాగి అని, ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జై భీమ్ రావు, భారత్ పార్టీ అద్దంకి నియోజకవర్గం ఇంచార్జి పులిపాటి హేబేలు, ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, ముండ్లమూరు మండల ఐక్యవేదిక బాధ్యులు కంచర్ల అంజయ్య, అద్దంకి గ్రంథ పాలకులు సుగుణ రావు, మంచు హనుమంతరావు, ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షుడు నక్కా కాంతారావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: తిరుమల లడ్డు ప్రాముఖ్యతను భక్తుల్లో కలిగించాలి అని మండలంలోని ప్రసిద్ధిగాంచిన గుంటిగంగ భవాని అమ్మవారి దేవాలయంలో గుంటి గంగమ్మ తల్లికి ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్ రెడ్డి, గోళ్లపాటి మోషే, సొసైటీ మాజీ చైర్మన్లు యాడిక యలమందా రెడ్డి, కుమ్మిత జయరామిరెడ్డి, వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ యడమకంటి సుబ్బారెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరెడ్డి, విష్ణు, షేక్.లతీఫ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మారం ఇంద్రసేనా రెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు పునూరి దేవదానం, మాజీ సొసైటీ అధ్యక్షులు పులి ప్రసాద్ రెడ్డి, మాజీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గుజ్జుల యోగిరెడ్డి, కైపు కృష్ణారెడ్డి, సంగు కొండారెడ్డి, యత్తపు మధుసూధన్ రెడ్డి, గోపు శ్రీనివాసరెడ్డి, గుజ్జుల వెంకటేశ్వర్లు, షేక్ హసన్ బాషా, షేక్.ఖాసింవలి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పురుగులు, తెగుళ్ళు నియంత్రణలో మందుల మోతాదు కీలకం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: పురుగులు, తెగుళ్ళ నియంత్రణకు వాడే మందు, ఎంతో కీలకమైన అంశమని, సరైన మందు, సరైన మోతాదు సరైన సమయంలో వాడినట్లయితే సమర్థవంతంగా నియంత్రించవచ్చు అని డిప్యూటీ డైరెక్టర్, సుబ్రహ్మణ్యం తెలిపారు. తూర్పు గంగవరం, గ్రామంలో క్షేత్ర పర్యటనలో భాగంగా వరి పంటల క్షేత్రాలను పరిశిలించి రైతులకు సలహాలు సూచనలు తెలియజేశారు. ఏఓబి ప్రసాద్‌రావు సిబ్బంది పాల్గొన్నారు.



## సీతారామ స్వామి విగ్రహ పున: ప్రతిష్ట



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్ల సీతారామ స్వామి కోదండరామ విగ్రహ పున:ప్రతిష్ట జరిగి 41 రోజుల పండుగను శనివారం వేద పండితులతో వైభవంగా జరిగినది. సీతారామ కళ్యాణం వేలాదిమంది భక్తులతో రంగరంగ వైభవంగా జరిగినది. వెలిగండ్ల గ్రామానికి చెందిన పూర్వ పురోహితుడు సురభి సుబ్రహ్మణ్యం ఈ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అన్ని కుల మత అతీతంగా పాల్గొని వైభవంగా సీతారామ కళ్యాణి నిర్వహించుకున్నారు. అనంతరం గ్రామంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబానికి పరామర్శ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మాజీ ఎంపీపీ కోట రామిరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మరణించారు. దశదినకర్మ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. స్థానిక వైకాపా నాయకులతో కలసి రామిరెడ్డి ఇంటికివెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. రామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, జి.మోషే, ఐవి.సు బ్బా రెడ్డి, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

## నూకసాని బాలాజీకి అభినందనలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: టూరిజం డవలప్ మెంట్ కార్పోరేషన్ (టిడిసీ) చైర్మన్‌గా ఎన్నికైన టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు నూకసాని బాలాజికి తాళ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అభిమానులు పూల మాలలు వ వేసి బొకేలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ పెద కాలేషా వలి (బడే), పార్ల మెంట్ ప్రధాన కార్యదర్శి ఎమ్.వెంకటేశ్వర రెడ్డి, బీసీ సంఘనాయకుడు వెలుగు సుబ్బారావు, యూత్ నాయకుడు యాతం శ్రీనివాస రెడ్డి, పలువురు అభిమా నులు వేరువేరుగా అధిక సంఖ్యలో వెళ్లి అభినందనలు తెలిపారు.

## యడవల్లిలో 'మన ఇల్లు మన గౌరవం'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో తెలుగుదేశం కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ ఏ.శివశంకర్ పాల్గొని యడవల్లి లేఅవుట్ కాలనీలో కొనసాగుతున్న గృహ లబ్ధిదారులు అందరితో మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమం నిర్వహిం చారు. సమావేశంలో సచివాలయం సెక్రెటరీ, సచివా ల యం, సిబ్బంది, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# భగత్ సింగ్,గుర్రం జాషువాల జయంతి వేడుకలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అద్దేపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భగత్ సింగ్, గుర్రం జాషువా ల జయంతి ని పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి,పాఠశాల పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ అమ్రేష్ లు,భగత్ సింగ్,జాషువాల చిత్రప టాలకు పూలమాలవేసిఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు పి.మనోజ్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ 23 సంవత్సరాల వయసులోనే దేశం కోసం ప్రాణ త్యాగం చేశాడన్నారు.అటువంటి వారి స్ఫూర్తిని విద్యా ర్థులు గుర్తించి దేశం కోసం, సమాజ హితవు కోసం పనిచేసే వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు.జలియన్ వాలాభాగ్ సంఘటన జరిగినప్పుడు దానిని చూసి చలించి పోయి బ్రిటిష్ వారి మీద కోపం తెచ్చుకొని బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమి వేసి స్వాతంత్రం సాధించుకోవాలని సహా య నిరాకరణ ఉద్యమంలో పాల్గొని, తనకు ఉరి వేసే ముందు వరకు కూడా ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాల ను పరిశీలిస్తూ,పుస్తకాలు చదువుతూ ఉండేవార న్నారు. భారతదేశానికి స్వాతంత్రం ఎందుకు అవసరమో కోర్టులో వాదించి దేశ ప్రజలలో చైతన్యం నింపిన గొప్ప విప్లవకారుడ న్నారు. అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని చదువుకు ం టూ జ్ఞానాన్ని సంపాదిస్తూ భగత్ సింగ్ కలలు గన్న సమ సమాజ స్థాపన కొరకు విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు.

# పాఠశాలలో గుర్రం జాషువా జయంతి వేడుకలు



నవయుగకవి చక్రవర్తి,కవికోకిల బిరుదాంకితుడు గుర్రంజాషువా జయంతి వేడుకలను శనివారం మండలంలోని ఉప్పలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గుర్రంజాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ జాషువా తనరచనల పదునుతో సమాజాన్ని మేలుకొలుపే విధంగా పుస్తకాలు రచించారని నేటితరం యువత జాషువా పుస్తక కధనాలు చదివి సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జాషువా పుస్తకాలు సామాజిక ప్రయోజనం లక్ష్యంగా రచనలు కొనసాగాయని ప్రతి విద్యార్థి జాషువాను స్ఫూర్తిగా తీసుకుని ఆయన రచించిన పుస్తకాలు చదవడం భాద్యతగా గుర్తించి సమాజా నికి ఉపయోగపడాలని అన్నారు. ఈకార్యక్ర మంలో పాఠ శాల హెచ్ యం ఖాజారంతుల్లా,ఉపాధ్యాయులు డి.పున్నమ్మ, యల్.ఆంథోని,షేక్ నాయబ్ రసూల్,జె.యస్. ఆనంద్ బాబు,రామయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్వర లక్షణాలతో బాలిక మృతి



మార్టూరు, మేజర్‌న్యూస్: జ్వర లక్షణాలతో బాలిక మృతి చెందిన ఘటన ఇసుకదర్శి గ్రామంలో చోటుచేసుకుంది. ద్రోణాదుల వైద్యులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. మార్టూరు మండలం ఇసుకదర్శి గ్రామానికి చెందిన మట్లూరి సాంబశివరావు, రాఘవ రాణి దంతులకు జన్మించిన మేఘన(11) సంవత్సరాలు, శనివారం ఉదయం జ్వర లక్షణాలు, విరేచనాలు, వాంతులు, కడుపు నొప్పితో చనిపోయిందని తెలిపారు. విషయం తెలుసుకున్న ద్రోణాదుల వైద్య సిబ్బం ది బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సమా చారం ఇచ్చారు. దీంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుండి వైద్యులు టీ.వెంకటేశ్వర్లు, బీఏల్వో, సీహెచ్ఓ డి.నాగేశ్వర రావు ఇసుకదర్శి గ్రామానికి చేరుకుని బాలిక మృతి వివరా లను తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంచాయితీ సెక్రటరీ, పంచాయితీ సర్పంచ్ నేతృత్వంలో శానిటేషన్ చేశారు. గ్రామంలో ఆరోగ్య సిబ్బంది గృహ సర్వే చేసి జ్వర కేసులు నమోదు చేశారు. అనంతరం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్రోణాదుల వైద్యాధికారి డి.దివ్యలహారి, జిపి ఆంజనేయులు, నారాయ ణమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బాధితునికి టీడీపీ నాయకులు రూ.20వేలు అందజేత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన డోలా తిరుపతినారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుడగా శనివారం మండల టిడిపి నాయకులు, కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రపూర్,మహారాష్ట్ర), జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా బాధితుడు తిరుపతినారాయణను పరమార్శించి సంయుక్తంగా 20,000 రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా భాదితునికి ధైర్యంగా ఉండాలని ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బాధితుడు కుటింబసభ్యులు టిడిపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ బడేనాయబ్ రసూల్, షేక్ రజ్జాబ్, రుసుం ఖాజావలి, షేక్ నాయబ్ రసూల్, ఖలీల్, షరీఫ్, సూరి, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## తాళ్లూరు-శ్రీశైలం బస్సు పునరుద్ధరణ చేయాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: 5 రోజులనుండి ఆపివేసిన అద్దంకి శ్రీశైలం (వయా) ముండ్లమూరు, తాళ్ళూరు, తూర్పు గంగ వరం, బొద్దికూర పాడు, రాజంపల్లి, పొదిలి బస్ సర్వీస్‌ను రెగ్యు లర్‌గా నడపాలి అని మండల ప్రజలు కోరుతున్నారు. అద్దంకి డిపో నుండీ అద్దంకి, నుండి శ్రీశైలం బస్ 2 నెలల నుండి నడుపు చున్నారు.ఈ బస్ ద్వారా అద్దంకి, ముండ్లమూరు, తాళ్లురు, దర్శి, పొదిలి మండలాల పరిధిలోని మాధవరం, తూర్పు గంగవరం, నాగంబొట్ల పాలెం, బొద్దీకూరపాడు, కొత్తపల్లి, రాజం పల్లి, మిగిలిన 10 గ్రామాల ప్రయాణీకులు శ్రీశైలం క్షేత్రంకు ప్రయాణీకులు ,భక్తులు,బాగా అలవాటు పడిన తరుణంలో గత 5 రోజులనుండి బస్ సర్వీస్ ను నిలుపు దల చేసారు. దీనివల్ల ప్రయాణీ కులు, భక్తులు బాగా ఇబ్బంది పడుచున్నారు. మీరుపై గ్రామాల ప్రయాణికుల కోరిక మేరకు వెంటనే పునరుద్ధరణ చేయాలని మండల ప్రజలు అద్దంకి డిపో వారినీ విజ్ఞప్తి చేశారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు



పామూరు, మేజర్‌న్యూస్: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి టిడిపి ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అందించడం జరుగుతుందని నర్రమారెళ్ళ ఉపసర్పంచ్ గుంటుపల్లి శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని నర్ర మారెళ్ళ పంచాయతీ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి నాగమల్లేశ్వరరావు, రవీందర్ రెడ్డి, ధనికుల వెంకటరత్నం సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా శ్రీదేవి బాధ్యతలు



దొనకొండ, మేజర్‌న్యూస్: మండల నూతన ఎంపీడీవోగా శ్రీదేవి శనివారం బాధ్యతలు స్వీకరించారు పల్నాడు జిల్లా వెల్దుర్తి మండల ఎంపీడీవోగా పనిచేస్తున్న ఆమె బదిలీపై దొనకొండకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీదేవిని పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేలు అందజేశారు.

## ఇంటి లబ్దిదారులు త్వరితగతిన ఇల్లు పూర్తి చేయాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వలో ఇళ్ళు మంజూరు చేయబడిన లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం చేపట్టాలని కొలలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ కోరారు. శనివారం సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ వీరంజనేయులు అధ్యక్షతన మన ఇల్లు-మన గౌరవం గ్రామసభ జరిగింది. 2025 మార్చిలోపు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేస్తే నగదు మొత్తం చెల్లిస్తారని, ఇల్లు కట్టుకోక పోతే రద్దు చేస్తారని తెలిపారు. గ్రామంలో 9 మంది ఇల్లు నిర్మాణం చేపట్టి పూర్తి చేయకుండా అపారని, వాళ్ళు వెంటనే పూర్తి చేయాలని హౌసింగ్ బోర్డ్ ఉద్యోగి ఆర్తి లబ్ధిదారులకు సూచించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నిర్మాణాలు త్వరలో పూర్తి చేయాలని కార్యదర్శి లక్ష్మీ కోరారు.

## తీరప్రాంత వాసుల, తీరనున్న చిరకాల వాంఛ



భట్టిప్రోలు,మేజర్ న్యూస్ :దశాబ్దాలుగా తీర ప్రాంతం మరియు దివిసీమ ప్రజలు ఎదురుచూస్తున్న మచిలీపట్నం-రేపల్లె రైల్వే లైన్ నిర్మాణం ముందడుగు వేయనున్నదని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ ఆశాభావం వ్యక్తం జేశారు.శనివారం భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ మచిలీపట్నం-రేపల్లె లైన్ ఆవశ్యకతపై బందరు పార్లమెంట్ సభ్యులు వల్లపనేని బాలశౌరి వివరణతో,కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని ఆమె పేర్కొన్నారు.ప్రస్తుతం మచిలీపట్నం నుండి గుడివాడ,విజయవాడ మీదుగా తెనాలి చేరుకోవాలంటే 113 కిలోమీటర్ల ప్రయాణించాల్సి వస్తుందని, ప్రస్తుతం కొత్త లైన్ పూర్తయితే తిరుపతి,చెన్నై పట్టణాలకు వెళ్లేందుకు ప్రయాణం సులువుగా ఉంటుందని, సరుకు రవాణాకు కూడా ఎంతగానో దోహదపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తపరిచారు.ఈ సమావేశంలో పలువురు జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారానికి పెద్ద పీట



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి పెద్ద పీట వేస్తున్నట్లు దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి ప్రభుత్వ వైద్యశాల వద్ద కల్వర్టుకు గొట్టిపాటి లక్ష్మి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ మహేష్, మున్సిపల్ అధికారులు, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిల ర్లు, టిడిపి, జనసే న, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక విషం తాగి యువకుడు మృతి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని మోక్షగుండం గ్రామానికి చెందిన మోక్షగుండం సత్యనారాయణ అనే యువకుడు అప్పుల బాధ తాళలేక మోక్షగుండం దగ్గర్లోని జగనన్న కాలనీలో గత ఆరో రోజుల కిందట మద్యంలో విషం కలుపుకొని తాగి చనిపోయాడు. సోమవారం ఉదయం పశువులను తోలుకొని అక్కడ మేపుకొనుచుండగా వాసన రావడంతో అక్కడికెళ్లి చూడగా యువకుడు చనిపోవడం గమనించి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు వచ్చి సమాచారం సేకరించి పోస్టుమార్టం కొరకు కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇతను బేస్తవారిపేటలో బార్బర్ షాప్ నిర్వహిస్తున్నారు. కుటుంబ అవసరాల కోసం చుట్టుపక్కల వారి వద్ద అప్పులు చేసి అప్పుల వారు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడిచేయగా అప్పుల బాధతో బలవన్మరణం చెందాడు. కుటుంబ సభ్యులకు హైదరాబాదు వెళ్లి అక్కడ బార్బర్ షాప్‌లో పనిచేసేందుకు వెళుతున్నానని చెప్పి మద్యంలో పురుగుమందు కలుపుకొని చనిపోయాడు. ఈ కేసును బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

## వెలుగు ఏపిఎంగా డి.జయరాజ్ బాధ్యతలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి వెలుగు ఏపిఎంగా డి.జయరాజ్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇతను సింగరాయకొండ వెలుగు ఏపీఎంగా పనిచే స్తూ సాధారణ బదిలీలో భాగంగా ఈ మండలంకు రావడం జరిగింది. ఇక్కడ పనిచే స్తున్న వెలుగు ఏపిఎం ఎం.భాగ్యలక్ష్మి సింగరాయకొండ మండ లంకు బదిలీపై వెళ్లడం జరిగింది అన్నారు. ఈ సంద ర్భంగా జయరాజు మాట్లాడుతూ ఈ మండలంలో ఎన్ని గ్రూపులు ఉన్నాయో ఎంత మంది వివోలో ఉన్నారో సోమవారం వివోలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అధికారం చేపట్టిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి సంక్షేమపథకాలు అమలు చేయాలని సిపియం జిల్లాకార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. శనివారం సిపియం సిఎస్ పురం శాఖ సమావేశం స్థానిక ఎస్టీకాలనీలో జరిగినది. ఈ కార్యక్రమంలో సయ్యద్ హనీఫ్, మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు, యు.రాజ్యలక్ష్మి, నరసింహులు, అంకమరావు, కరీముల్లా, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్య కవిత్వంతో కుల రక్కసిపై నేలకూలిచి పోరాడిన గుర్రం జాషువా




రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగు పద్య కవిత్వంతో సమాజంలోని కుల వ్యవస్థ పై పోరాడిన మహాకవి గుర్రం జాషువా అని చందోలు నాగమల్లేశ్వరరావు గ్లోబల్ ఫౌండేషన్ జమైక అధ్యక్షులు బొంత కాలెబ్ రాజు అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ విశాఖ విశ్వ జూనియర్ కళాశాలలో గుర్రం జాషువా 129 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు పద్యాన్ని తేనెలో ముంచి అందించిన మహాకవి జాషువా అని కొనియాడారు. పద్యాన్ని ఆయుధముగా మలచి కుల రక్కసిని నేల కూల్చిన కవి యోధుడు గుర్రం జాషువా అన్నారు. అంటరాని కులంలో పుట్టిన తాను శివాలయంలోకి వెళ్లి శివుడుతో మొర పెట్టుకోవడానికి అవకాశం లేకపోవడంతో మహాకవి జాషువా గబ్బిలం ద్వారా కాశీ నుండి కన్యాకుమారి వరకు అన్ని దేవాలయాలకు వెళ్ళగలిగిన గబ్బిలంకు తన గోడును చెప్పి కాశీలో ఉన్న శివాలయానికి వెళ్లి అక్కడ శివుడితో తన మొర వినిపించాలని గబ్బిలం పుస్తకాన్ని రచించారు. జషువా పద్య రచనలో దిట్ట అని, వీరి గబ్బిలం, పిరదౌశి, కాందిశీకులు, ముంతాజ్మహల్, క్రీస్తు చరిత్ర ఇంకా ఎన్నో ఖండ కావ్యాలు వీరికి సన్మాన సత్కారాలు అందించాయని వివరించారు. కవి కోకిల, కవి విశారద, కవి సింహ, కవి దిగ్గజ, మధుర శ్రీనాథ్, కవి సామ్రాట్, నవయుగ కవి చక్రవర్తి, కళాప్రపూర్ణ, పద్మభూషణ్ ఇలాంటివెన్నో బిరుదులు పురస్కారాలు అందుకున్నా మహా కవి జాషువా అన్నారు. ఆ మహాకవి జాషువాను స్మరించుకుంటూ... రచయితలకు వివిధ రంగాలలో సేవలందించిన వారికి ఘన సత్కారములు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొవ్వ ఉపాధ్యక్షుడు, చందోలు దేవదాస్, జూలకంటి బుజ్జిబాబు, కొత్తపల్లి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకవి సామ్రాట్ గుర్రం జాషువా 129వ జయంతి సభ



జాకబ్ ఆదం షఫీ పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: జంట కవులుగా విఖ్యాతి నొందిన తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్లపిళ్ళ వెంకట శాస్త్రి చే కాలికి గండ పెండేరం తొడిగించుకున్న మహాకవి జాషువా అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ కొనియాడారు. సెప్టెంబర్ 28 న సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన గుర్రం జాషువా 129వ జయంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు .జాషువా బాపట్లలో ఉన్న రోజుల్లో ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు రావూరి శ్రీశైల పతికి చాలా సన్నిహితంగా ఉండే వారని వీర శివాజీ అనే గ్రంథాన్ని శ్రీశైలపతికే అంకితం ఇచ్చారని తెలియజేశారు.వారు ఒక మతానికి ఒక ప్రాంతానికి కట్టుబడలేదన్నారు. అందుకే వారు విశ్వకవి సామ్రాట్ గా సార్ధక నామధేయులయ్యారని ప్రశంసించారు. ఈ సభలో ఎం

# సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు సాగు చేసిన పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా ఆత్మ డిపిడి సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని చింతలపూడి గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్‌కెవివై ర్యాఫ్ టాప్ పథకం కింద పొలంబడి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలో సాగులో ఉన్న మిరప కంది మొక్క జొన్న వరి పంటలను జిల్లా ఆత్మ డిపిడి సుబ్రహ్మణ్యం, కె.వి.కె దర్శి కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, జిల్లా వనరుల కేంద్రం రామ్మోహన్‌రావు, ఒంగోలు ఏవో శేషమ్మ, వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్ పరిశీలించి, ఆ పంటలపై యాజమాన్య పద్ధతులను రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆత్మ డిపిడి సుబ్రమణ్యం మాట్లాడుతూ పంటలను సకాలంలో సమగ్ర సస్యరక్షణ పర్యలు, తెగుళ్ల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలు సలహాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.ఎన్.ఎఫ్ యూనిట్ ఇన్చార్జిలు మేదరమెట్ల వేణుగోపాల్, మాలంపాటి కోటయ్య, ఐసిఆర్‌పి వరగాని అశోక్, ఎంపీఈవోలు నరేంద్ర, అబ్దుల్ రజాక్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన విద్యార్థులకు అవసరం



కొమరోలు, మేజర్‌న్యూస్: సైబర్ నేరాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన అవసరమని యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్ విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక ఎస్బిఎన్ఆర్ఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపల్ రేవతి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వకృత పోటీలను నిర్వహిం చగా, స్వయంగా బ్యాంక్ మేనేజర్ వీక్షించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుండే పోటీ తత్వం అలవర్చుకొని ప్రతి ఒక్క అంశంపై అవ గాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అంతేకాకుండా ప్రస్తుత పరిస్థితుల్లో ఆన్లైన్ ట్రాన్సాక్షన్, సైబర్ నేరాలపై ప్రత్యేకంగా అవగాహన పెంపొందించుకొని, సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోకుండా ఉండేలా విద్యార్థి దశలోనే నేర్చుకో వడ ం కారణంగా వారితో పాటు వారి కుటుంబ సభ్యులను కూడా అవగాహన కలిగించడం అవసరమని తెలియజేశారు. అనం తరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ రేవతిలతో కలిసి యూనియన్ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ ఫరూక్ బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, బ్యాంకు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యం



దర్శి, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అంగన్వాడీల ద్వారా పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. మండల కేంద్రమైన దొనకొండలో శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహార వారోత్సవాలలో మన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. వారితో పాటు మండల యంపిడిఓ, సిడిపిఓ భారతి, ఐసిసి ప్రాజెక్ట్ అధికారులు, తదితర అధికారులు ఉన్నారు. ఈ సంద ర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పిల్లల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ, అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రతి బిడ్డకు పౌష్టికాహారం అందేలా అందరూ బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం ఏ సంకల్పంతో అయితే భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసం పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేస్తుందో అది సక్రమంగా వారికి అందే విధంగా మనం బాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు చైతన్యంతో ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్ని సకాలంలో అందేందుకు సహకరించాలని కోరారు. అధికారులు అప్రమత్తతో ఉండి సకాలంలో సరైన సమయంలో పిల్లలకు ప్రభుత్వం అందజేసే కోడిగుడ్లు, చిక్కీచెక్కలతో పాటు ఇలా అనేక పౌష్టికాహార వస్తువులను వారికి అందించాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందన్నారు. నేను కూడా మీతో పాటు పౌష్టికాహారం అందించే కార్యక్రమంలో పాలు పంచుకుంటానని గొట్టిపాటి లక్ష్మి మాట ఇచ్చారు.

# శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైసిపి నేతలు ప్రత్యేక పూజలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద దోర్నాల గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తిరుమల లడ్డు ప్రసాదం విషయంలో చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని కోరుతూ దోర్నాలలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో శనివారం వైసీపీ నాయకులు పూజ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో దోర్నాల మండల కన్వీనర్ ఘంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, మాజీ ఎంపీపీ జోగి వెంకట నారాయణ, మాజీ సర్పంచ్ యక్కండి లింగారెడ్డి, రాంభూపాల్ రెడ్డి, లాలు నాయక్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

### విద్యుత్తుకాంతుల నడుమ విఘ్నేశ్వరుడు, ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గణేషుడు

### అలరించిన ప్రత్యేక వేషధారణలు, ఆకట్టుకున్న భారీ ఆంజనేయ స్వామి వేషధారణ

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి గొట్టిపాటి తనయుడు

### పోటెత్తిన మహిళా భక్తులు -నాగులపాడు గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో ఊరేగింపు





అద్దంకి మేజర్ న్యూస్: మండలంలోని నాగులపాడు గ్రామంలో గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ వినాయక నిమజ్జనం మహోత్సవ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. తెదేపా నాయకులు కరి పరమేష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామంలోని వీధులలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అద్దంకి పట్టణంలోని రామ్ నగర్ సమీపంలో ప్రత్యేకంగా విద్యుత్తుతో అలంకరించిన వాహనంపై ముందు భాగంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఉంచి వాహనం పైభాగాన వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. డీజే సౌండ్ల మధ్య యువత కేరింతలు కొట్టారు. ప్రత్యేక వాహనాలపై విద్యుత్తుతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేష్, మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఫోటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళల కోలాట ప్రదర్శన ఎంతగానో అలరించింది. బాణాసంచాతో అద్దంకి పట్టణం దద్దరిల్లింది. ప్రత్యేక వేషధారణలు ఎంతగానో అలరించాయి. నాగులపాడు గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నిమజ్జన కార్యక్రమాన్ని చూసేందుకు పట్టణంలోని ఆయా ప్రాంతాలతో పాటు చుట్టు పక్కలగ్రామాల నుంచి భారీ ఎత్తున జనం నామ్ రహదారి పైకి వచ్చారు.

గతంలో ఎన్నడూ లేనివిధంగా మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని తిలకించేందుకు రోడ్లపైకి వచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన విఘ్నేశ్వరుని వాహనం ఆంధ్రాబ్యాంక్ సమీపంలోకి రాగా మంత్రి రవికుమార్ కుమారుడు హర్షవర్ధన్ అక్కడకు చేరుకొని విఘ్నేశ్వరుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంపై ఉండి ప్రజలకు అభివాదం చేస్తూ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి ముందుకు సాగారు. సాయంత్రం 6 గంటలకు రాంనగర్ వద్ద నుండి బంగ్లా రోడ్డు, పాత బస్టాండ్ సెంటర్, పోతురాజు గండి, భవాని సెంటర్ మీదుగా గుండ్లకమ్మ వరకు ఊరేగింపు నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఇద్దరు చిన్నారుల అదృశ్యం



మద్దిపాడు, మేజర్న్యూస్ : పోలీస్ స్టేషన్ పరిధిలోని దొడ్డవరప్పాడు గ్రామములో ఇద్దరు చిన్నారులు అదృశ్యమైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం ఈనెల 21వ తేదీన నెల్లూరు జిల్లా,జలదంకి మండలం, కమ్మవారిపాలెం నుండి మద్దిపాడు మండలం దొడ్డవరప్పాడు గ్రామానికి బాతులు మేపుకోవటానికి నాగుల్ లాజరు మరి కొంతమంది వచ్చి ఒక పొలంలో గుడిసెలు వేసుకొని బాతులు మేపుకుంటూ ఉన్నారు. ఈనెల 26వ తేదీన నాలుగు గంటల సమయంలో చిన్నారులను గుడిసెలో వదిలిపెట్టి అక్కడ ఉన్న పేరం లక్ష్మీనారాయణకు పిల్లలను చూస్తూ ఉండమని చెప్పి తండ్రి నాగులు లాజర్ అతని భార్యతో కలిసి వాళ్ళ సొంత ఊరు వెళ్లి వస్తాం అని చెప్పి వెళ్లారు.

తిరిగి మరుసటి రోజు శుక్రవారం ఉదయం 11గంటలకు గుడిసెలకు వచ్చి చూడగా పిల్లలు కనిపించకపోవ డంతో రాత్రి 10 గంటల వరకు ఎంత వెతికినా ఆచూకీ తెలియకపోవటంతో పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేశారు. అప్పటినుండి పోలీసు వారు చుట్టుపక్కల గ్రామాల్లో సిబ్బందితో కలిసి వెతుకుతున్నారు. ఒంగోలు పోలీస్ కంట్రోల్ రూమ్ కూడా తెలియజేశామన్నారు. ఎస్సై. శివరామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి

ఒంగోలు, మేజర్న్యూస్: నగరంలోని సి.వి.యన్ రీడింగ్ రూంపైఆవరణలో 28వ తేదీ శనివారం శ్రీ నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్వారి ఆధ్వర్యంలో నవయుగ కవి చక్రవర్తి, విశ్వకవి, కవికోకిల గుర్రం జాషువా 129వ జయంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం సంస్థ అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు నిర్వహణలో కార్యదర్శి కనమాల రాఘవులు అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమంలో కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, డా పరాకుంశం కేశవాచార్యులు, రాయపాటి ఆశీర్వాదం, కరవైంది సుబ్బారావు, ఆపరేటర్ వెంకటేశ్వర్లు, గుంటూరు సత్యనారాయణ, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, నూకతోటి శరత్ బాబు, మిట్నసల శాంతారావు, ఐ.నరసింహారావు, కోప్పోలు వెంకటేశ్వర్లు, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

### ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ దామోదర్

ఒంగోలు, మేజర్న్యూస్: నిత్యం ప్రజల సేవకే అంకితమైన పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే ధ్యేయమని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. 'వరల్డ్ హార్ట్ డే' సందర్భంగా ఒంగోలు పట్టణంలోని కిమ్స్ హాస్పిటల్స్ వారి సహకారంతో శనివారం జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో పోలీసు సిబ్బంది, హోమ్ గార్డ్స్, డిపిఓ సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు, వారి కుటుంబ సభ్యులకు, ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్లు వలన గుండె సంబంధిత సమస్యలు ఎక్కువ అవుతున్నాయని, పోలీసు సిబ్బంది గుండె సంరక్షణ, హార్ట్ సంబంధిత వ్యాధులు వాటికి చికిత్స మరియు గుండెపోటుకు గురైన వ్యక్తిని ఎలా గుర్తించి ప్రాథమికంగా చేయాల్సినవి సీపీఆర్ విధానాలపై అవగాహన కల్గి ఉండాలని సూచించారు. గుండె ఆరోగ్యకరమైన స్థితిలో ఉంచడానికి మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడికి దూరంగా ఉండాలని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించి, ఆరోగ్యపరమైన సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించి ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేపించుకున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు యస్.వి.శ్రీధర్ రావు, కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కిమ్స్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ టి. గిరి నాయుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంకిరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ శ్రీహరి రెడ్డి, వైద్యులు లక్ష్మణ్ రెడ్డి, కపిల్ కార్తికేయ రెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, డీపీఓ సులోచన, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామరెడ్డి, పోలీస్ సిబ్బంది, కిమ్స్ హాస్పటిల్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎస్సీ ఎస్టీ భూముల్ని ఆక్రమించినా కేసులూ లేవు, అరెస్టులూ లేవు

### రిలీఫ్ ఇవ్వకుండా ఎస్సీ ఎస్టీలను వేధిస్తున్నారు

### ఎస్టీ కమిషన్కు దళిత నేత నీలం ఫిర్యాదు



ఒంగోలు, మేజర్న్యూస్: ప్రకాశం జిల్లాలో ఎస్సీ ఎస్టీ యాక్టు అమలులో వివక్షను అడ్డుకోవాలని నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ జాతోతు హుస్సేన్ నాయక్ను దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కోరారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా శనివారం ఒంగోలు వచ్చిన కమీషన్ మెంబర్ను నాగేంద్ర కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీలు సాగు చేసుకుంటున్న భూములను ఆక్రమించుకున్న వారిపై పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని, రెవెన్యూ అధికారులు ఎస్సీ ఎస్టీల భూమి హక్కులను గుర్తించడం లేదన్నారు. ఎస్సీ ఎస్టీ యాక్టు కేసుల్లో రిలీఫ్ మంజూరులో కొర్రీల మీద కొర్రీలు వేస్తూ కలెక్టరేట్ అధికారులు బాధిత ఎస్సీ ఎస్టీలను వేధిస్తున్నారన్నారు. తాళ్లూరు పోలీస్స్టేషన్ పరిధిలో చింతలపాలెం గ్రామంలో ఎస్టీలను భూమి నుంచి వెళ్లగొట్టేందుకు జరిగిన దాడిపై నమోదైన ఎస్సీ ఎస్టీ కేసు క్రైమ్ నెంబర్ 155/21లో, బాధితులకు రిలీఫ్ ఇవ్వకుండా మూడు సంవత్సరాలుగా కలెక్టరేట్ అధికారులు వేధిస్తున్నారన్నారు. తాళ్లూరు మండలం చింతలపాలెం, గిద్దలూరు పట్టణంలో ఎస్టి కులస్తులు పై జరిగిన దాడి ఘటనలపై కేసు నమోదు చేయకపోవటాన్ని బట్టి జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయకూడదని పోలీసులు భావిస్తున్నట్టుగా అనుమానించాల్సి వస్తుందని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగేంద్ర వెంట మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, మక్కెన వర కుమార్, కసుకుర్తి రాజు తదితరులు ఉన్నారు.

## సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు



ఒంగోలు, మేజర్న్యూస్ : సచివాలయంలో నలుగురు శాఖ అధికారులు జంప్ అయ్యారు. మండల పరిధిలోని పైడిపాడు గ్రామం ఉన్న సచివాలయంలో మధ్యాహ్నం 1 సమయంలో నాలుగు శాఖ అధికారం మాత్రమే ఉన్నారు. అందులో పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహిళా పోలీస్ డిజిటల్ అసిస్టెంట్ మిగిలిన అధికారులు వచ్చారు, వెళ్లారు జంప్ అయ్యారు. అడిగే అధికారులు లేరు. ఇది పనితీరు ఇలా ఉంది. ప్రభుత్వాలు మారిన అధికారులు ఇంకా మార్పు రాలేదు. మండల స్థాయి అధికారులు ఇకనైనా సచివాలయం వైపు ప్రత్యేక దృష్టి పెట్టి 11 శాఖ అధికారులు ప్రభుత్వం కేటాయించిన సమయం వరకు ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అయితే ఆ గ్రామంలో ప్రజలకు సచివాలయంలో అధికారులు ఉంటారు లేరు నమ్మకం లేని పరిస్థితి చోటుచేసుకుంది.

## విద్యార్థులు సమాజాభివృద్ధికి దోహదపడాలి

ఒంగోలు, మేజర్న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు సమాజాభివృద్ధికి దోహదపడాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రకాశం జిల్లా జనరల్ కౌన్సిల్ ఈరోజు ఒంగోలులోని మాదాల నారాయణ స్వామి భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఉపన్యాసకులుగా విచ్చేసిన హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అన్ని రంగాలలో విద్యార్థులే కీలకమని, భారత దేశంలో కూడా ఉన్న సహజ వనరులను ఉపయోగించుకొని విద్యార్థులు ముందుకెళ్తున్నారన్నారు. సమాజ శ్రేయస్సు కొరకు ఏ పోరాటం చూసిన విద్యార్థులే కీలకమన్నారు. సామాజిక సంఘసంస్కర్తలు అయిన జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సహిత్ భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఫియ నాయకులు ఎం.రాఘవరావు, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రాజశేఖర్లు మాట్లాడారు. నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులుగా సిహెచ్.శ్యామ్, జిల్లా కార్యదర్శిగా జల్లి.వెంకటేష్, జిల్లా కోశాధికారిగా వి.కోటి తో పాటు 13 మంది తోటి నూతన కార్యవర్గం ఎన్నికయింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పర జాలన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ తదితరులు పాల్గొన్నారు.